ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. గుజరాత్‌లోని సోమనాథ్ దేవాలయం శతాబ్దాలుగా ఎన్నోదాడులకు ఎదురోడి నిలిచి దేశ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. భారత తీర రక్షక దళం కోస్ట్ గార్డుకు చెందిన తొలి స్వదేశీ కాలుష్య నియంత్రణ నౌక 'సముద్ర ప్రతాప్' ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు గోవాలో జలప్రవేశం చేయించారు.
3. బియ్యం ఉత్పత్తిలో చైనాను వెనకకు నెట్టి భారత్ ప్రపచంలోనే అత్యధిక ఉత్పత్తి సాధించిన దేశంగా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.
4. రేపటి వరకు ఢిల్లీ, ఛండిఘర్, ఈశాన్య ఉత్తరప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్,. ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో దట్టమైన పొగ మంచు కురుస్తుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------------

**PM - SOMNATH**

శతాబ్దాలుగా ఎన్నోదాడులకు గురైనప్పటికీ గుజరాత్‌లోని ప్రభాస్ పటన్‌లో గల సోమనాథ్ దేవాలయం తట్టుకుని నిలిచి దేశ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సోమనాథ్ దేవాలయంపై దాడి జరిగి వెయ్యి సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి ఒక వ్యాసం రాస్తూ ఎన్నో ఒడిదొడుకుల దేవాలయం మొక్కవోని నాగరికత స్ఫూర్తికి సోమనాథ్ దేవాలయం నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. ఈ కట్టడం ఎన్నో సంఘర్షణలు తట్టుకుని తన పూర్వ వైభవంతో నిలబడగలగిందని పేర్కొన్నారు.

సోమనాథ్ అనే పదాన్ని వినగానే దేశ ప్రజల హృదయాలలో, మనస్సులలో గర్వం ఉప్పొంగుతుందని, ఇది భారతదేశ ఆత్మకు ప్రతీక అని ప్రధానమంత్రి తెలిపారు. ఈ గొప్ప పుణ్యక్షేత్రంపై జరిగిన మొదటి దాడి జరిగి వెయ్యి సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ 2026వ సంవత్సరానికి సోమనాథ్ ఆలయానికి ఒక ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని మోదీ అన్నారు. జనవరి 1026 సంవత్సరంలో నాగరికతకు ప్రబలమైన చిహ్నాన్ని నాశనం చేసే ప్రయత్నంలో గజినీ మహమూద్ ఆలయంపై దాడి చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. గతంలోని దురాక్రమణదారులు ఇప్పుడు గాలిలో కలిసిపోయిన ధూళి అని, వారి పేర్లు విధ్వంసానికి పర్యాయపదాలుగా మారాయని అన్నారు. సోమనాథ్ కథ కేవలం ఒక ఆలయానికి సంబంధించినది కాదని, దేశ సంస్కృతిని, నాగరికతను కాపాడిన అనేక మంది భారత్ మాత బిడ్డల అచంచలమైన ధైర్యానికి సంబంధించినదని మోదీ పేర్కొన్నారు.

**NSD**

------------------------------

**RAJNATH-SAMUDRA PRATAP**

భారత తీర రక్షక దళం కోస్ట్ గార్డుకు చెందిన తొలి స్వదేశీ కాలుష్య నియంత్రణ నౌక 'సముద్ర ప్రతాప్' ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు గోవాలో జలప్రవేశం చేయించారు. ఈ నౌక సముద్ర కాలుష్య నియంత్రణ నిబంధనల అమలు, సముద్ర చట్ట అమలు, పరిశోధన, రక్షణ కార్యకలాపాలు, అలాగే భారతదేశ ప్రత్యేక ఆర్థిక మండలం (EEZ) రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. దేశ ప్రజల ఉమ్మడి కార్యసాధనకు ఈ నౌక చిహ్నంగా నిలుస్తుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సంతోషం వ్యక్తం చేశారు.  తీర ప్రాంత భద్రత సమస్యలు పరిష్కృతం అవుతాయని అన్నారు. సముద్ర జీవ వైవిధ్యతను కాపాడవలసిన నైతిక బాధ్యతను నెరవేర్చడానికి ఈ నౌక దోహదపడుతుందని అన్నారు. భవిష్యత్ లో చేపట్టబోయే ప్రాజెక్టులను 90 శాతం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించాలని ఆయన కోరారు. 114.5 మీటర్ల పొడవు గల ఈ నౌకలో 60 శాతం కంటే ఎక్కువగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన విడి భాగాలు ఉపయోగించారు. 4,200 టన్నుల బరువున్న ఈ నౌక గంటకు 22 నాట్స్‌కు మించిన వేగంతో ప్రయాణించగలదు. ఈ నౌక 6,000 నాటికల్ మైళ్ల ప్రయాణ సామర్థ్యాన్ని కలిగి ఉంది.

## S/B – RAJNADH SINGH

**NSD**

------------------------------

## EC - WB DGP

ఎన్నికల పరిశీలకుడు సి. మురుగన్ పశ్చిమ బెంగాల్ లోని దక్షిణ చౌబీస్ పరగణ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ క్యాంపుల సందర్శన సందర్భంగా జరిగిన అల్లరి మూకలు జరిపిన దాడి ఘటనలో తీవ్ర భద్రతా లోపాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం నిర్ధారించింది. కాగా దీనిపై రాష్ట్ర డీజీపీ రాజీవ్ కుమార్ సమర్పించిన నివేదికపై రేపు సాయంత్రం 5 లోగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం కోరింది. మరోసారి ఎన్నికల పరిశీలకులు కానీ, ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలకులు కానీ రాష్ట్రంలో పర్యటించినప్పుడు తగినంత భద్రతను ఏర్పాటు చేయాలని రాజీవ్ కుమార్ ను ఆదేశించింది. డైమండ్ హార్బర్ సబ్ డివిజన్ లోని మగ్రహాట్ 1, మగ్రహాట్ 2 ప్రాంతాల్లో పర్యటిస్తుండగా తనకు ఎదురైన పరిస్థితుల గురించి 2005 సంవత్సరానికి చెందిన ఐఏఎస్ అధికారి మురుగన్ పశ్చిమ బెంగాల్ ఎన్నికల ముఖ్య అధికారి మనోజ్ అగర్వాల్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ చర్య తీసుకుంది.

**NSD**

------------------------------

## AYODHYA - RAM TEMPLE

అయోధ్యలోని శ్రీరాముని దేవాలయానికి పూర్తి భద్రతను కల్పించడం కొరకు 4 కిలో మీటర్ల పొడవున ప్రహారి గోడను నిర్మిస్తున్నట్లు శ్రీ రామ మందిర్ నిర్మాణ్ సమితి చైర్మన్ నృపేంద్ర మిశ్రా చెప్పారు. రామ మందిరం చుట్టు అబేధ్యమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 4 కిలో మీటర్ల పొడవున ప్రహారి గోడ నిర్మాణం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని అలాగే ఆలయ భద్రతను పర్యవేక్షించడానికి ప్రహారీ గోడలో భద్రత పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా అత్యాధునికమైన నాలుగు గడియారపు టవర్లను నిర్మిస్తామని తెలిపారు. దేవాలయంలోని కట్టడాల భద్రతను పెంచడానికి ఈ గోడను నిర్మిస్తున్నట్లు శ్రీరామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్టు తెలిపింది. ఈ గోడ నిర్మాణానికి 80 నుంచి 100 కోట్ల రూపాయల

పెచ్చించనున్లు తెలిపింది. ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ ఈ గోడ నిర్మాణాన్ని చేపడుతుంది.

**NSD**

-------------------------------

## PM- JOSHI WISH

బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ మురళీ మనోహర జోషి జన్మదినం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక పోస్టు చేస్తూ మురళి మనోహర్ జోషి గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడని, మేధావిగా జాతీయ వాదిగా వారి గొప్పతనం ఎనలేనిదని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విద్యా, సంస్కృతి, నాగరికత విలువలను సుసంపన్నం చేయడానికి ఎనలేని సేవలు చేశారని పేర్కొన్నారు.

**NSD**

-------------------------------

## SHAH- KALYAN SINGH TRIBUTE

సీనియర్ బీజేపీ నాయకుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కళ్యాణ్ సింగ్ జయంతి సందర్భంగా ఈ రోజు కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాళులర్పించారు. సామాజిక మాధ్యమంలో పోస్టు చేస్తూ నేర రహిత పరిపాలనకు కళ్యాణ్ సింగ్ ఒక చిహ్నంగా నిలిచారని, సంస్కృతి, దేశ వారసత్వ పరిరక్షణ సిద్ధాంతాలలో ఖల్యాణ్ సింగ్ ఏనాడు రాజీ పడలేదని పేర్కొన్నారు. పదవులతో సంబంధం లేకుండా సైద్ధాంతిక విలువల కోసం కళ్యాణ్ సింగ్ కట్టుబడి ఉండేవారని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజా సేవ కోసం తమ జీవత పర్యాంతం కళ్యాణ్ సింగ్ కృషి చేశారని, ప్రజలు వారిని నిరంతరం గుర్తి చేసుకుంటు ఉంటారని, వారి ప్రజా జీవితం స్ఫూర్తి ప్రదాయకంగా నిలుస్తుందని అన్నారు.

**NSD**

-------------------------------

## REV. ASSAM EARTHQUAKE

అస్సాంలో ఈ ఉదయం 4 గంటల 15 నిమిషాలకు భూకంపం నమోదైంది. మోరీ గావ్ జిల్లాలో భూతలానికి 50 కిలో మీటర్ల లోతున భూకంప కేంద్రం గుర్తించారు. భూకంప  తీవ్రత రిక్టర్

స్కేల్ పై 5.1గా నమోదైంది. భూకంపం సంభవించినప్పుడు మోరీ గావ్ సహా పరిసర జిల్లాల్లో భూప్రకంపనలు నమోదయ్యాయి. ఆందోళన చెందిన ప్రజలు ఇళ్ల నుండి బయటికి పరుగులు పెట్టారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లుగా సమాచారం అందలేదు. ఈ భూకంప ప్రకంపనలు పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ లలో కూడా నమోదయ్యాయి.

**NSD**

------------------------------

**SHIVRAJ-CROP SEED**

బియ్యం ఉత్పత్తిలో చైనాను వెనకకు నెట్టి భారత్ ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి సాధించిన దేశంగా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. భారత దేశ బియ్యం ఉత్పత్తి 150 మిలియన్ టన్నులు దాటింది. కాగా చైనా 145.28 మిలియన్ టన్నులు మాత్రమే బియ్యం ఉత్పత్త చేయగలిగిందని తెలిపారు. భారతదేశం ఇప్పుడు విదేశీ మార్కెట్లలోకి బియ్యాన్ని సరఫరా చేస్తుందని తెలిపారు.

**BYTE - SHIVRAJ SINGH CHOUHAN**

**NSD**

------------------------------

**IMD-WEATHER**

ఢిల్లీ, ఛండీఘర్, ఈశాన్య ఉత్తరప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్,. ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో రేపటి వరకు దట్టమైన పొగ మంచు కురుస్తుందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ గంగానది తీర ప్రాంతం దేశ ఈశాన్య ప్రాంతం, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉప హిమాలయ సానువుల ప్రాంతంల్లో అక్కడక్కడ రానున్న రెండు రోజుల పాటు పొగ మంచు ఆవరించి ఉండవచ్చని తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో కూడా ఈ నెల 9 వరకు ఇలాంటి పరిస్థితే కొనసాగవచ్చని పేర్కొంది.

**NSD**

------------------------------

**SHUKLA** **DP-I** **05.01.2026**

**PM- JOSHI WISH**

Prime Minister Narendra Modi has greeted Senior BJP leader and

former Union Minister Dr. Murli Manohar Joshi on his birthday today. In a social media post, Prime Minister described Dr. Joshi a respected statesman, towering intellectual and steadfast nationalist. Mr Modi said, his lifelong commitment to service, especially in education, culture and popularising the nation's civilisational values has enriched public life.

**ISHANI/ANKIT/0921 HRS**

**SHUKLA :: JAIRAJ** **MP-II**
**05.01.2026**
**REV. ASSAM EARTHQUAKE**

A 5.1 magnitude earthquake struck central Assam at 4:17 AM today. The epicentre of the tremor was near Assam's Morigaon district at a depth of 50 km. The tremors were felt across several parts of central Assam, including Morigaon and nearby districts, triggering panic among residents who rushed out of their homes. However, no immediate reports of loss of life or damage to property have been received so far. **The tremors were also felt in neighbouring countries of Bhutan, Nepal and Bangladesh.**

**AMINUL HAQUE**
**JWADDER/GUWAHATI/MAIL/CB/VISHAL/NET/0805**

**SHUKLA :: JAIRAJ** **MP-I**
**05.01.2026**
**EC - WB DGP**

The Election Commission has found “serious security lapses” into the mob attacks on electoral roll observer C Murugan during his visit to the special intensive revision (SIR) hearing camps in South 24 Parganas of West Bengal. The Commission has sought an action taken report from state director general of police Rajeev Kumar about it by 5 PM tomorrow. The EC also ordered Mr Kumar to depute a senior police officer next time to accompany any electoral roll observer/ special electoral roll observer with adequate security to ensure their safety during field visits. Its step came after Mr Murugan, an IAS officer of 2005 batch, reported to Chief Electoral Officer, West Bengal Manoj Agarwal about the incidents he had

faced at Magrahat– I, Magrahat– II and Kulpi block of Diamond Harbour sub-division on December 29.

**NET/0756**

**SHUKLA :: JAIRAJ** **MP-I**
**05.01.2026**
**AYODHYA - RAM TEMPLE**

In Ayodhya, a four km long boundary wall is being constructed for fool proof security of Sriram Temple. Chairman of Shri Ram Mandir Nirman Samiti Nripendra Mishra said that the security of Ram Mandir will be completely impenetrable. He said that the construction work of the four kilometer long boundary wall which is being built around the temple premises has started. State-of-the-art equipment is being installed in the boundary wall for monitoring and security of the temple. He said that for the security of the temple complex, four watch towers will be built, in which equipment equipped with modern technology will be installed. According to Shri Ram Janmabhoomi Tirath Keshetra Trust, the wall aims to enhance the security of the temple complex and establish it as a well-organised religious structure. This construction work is estimated to cost around 80-90 crore rupees. The Engineers India Limited has been entrusted with the responsibility of constructing the wall.

**SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0747**

**BS** **DP-I**
**05.01.2025**

**PM - SOMNATH**

Prime Minister Narendra Modi has said that the Somnath Temple, located in Prabhas Patan, Gujarat, continues to stand tall as a symbol of country's enduring spirit despite repeated assaults over the centuries. In an Op-Ed marking the historic milestone of one thousand years since the first attack on Somnath in the year one thousand 26, the Prime Minister said, there can be no better example of a civilisation's indomitable spirit than Somnath, which stands gloriously after overcoming immense odds and struggles.

The Prime Minister wrote that merely hearing the word Somnath instils a sense of pride in the hearts and minds of the countrymen, calling it an eternal proclamation of India's soul. Mr. Modi said that the year 2026

holds significance for the Somnath Temple, as it marks one thousand years since the first attack on this great shrine. He recalled that in January 1026, Mahmud of Ghazni attacked the temple in an attempt to destroy a powerful symbol of faith and civilisation through a violent and barbaric invasion. He said that the aggressors of the past are now dust in the wind, their names synonymous with destruction. He noted that Somnath's story is not merely about a temple, but about the unbreakable courage of countless children of Bharat Mata who safeguarded the nation's culture and civilisation. He said it is the same spirit that is visible in the nation today, one of the brightest spots of global growth, having overcome centuries of invasions and colonial loot. The Prime Minister said that the world is looking at India with hope and optimism and wants to invest in its innovative youngsters. He added that India's art, culture, music and several festivals are going global, while Yoga and Ayurveda are making a worldwide impact by promoting healthy living. The Prime Minister noted that solutions to some of the most pressing global challenges are also emerging from India.

The Prime Minister expressed confidence that if the Somnath Temple, which was attacked a thousand years ago and faced continuous attacks thereon, could rise again and again, then the nation too could be restored to the greatness it had embodied before the invasions.

**<><>ANKIT/1011**

**SHUKLA MP-I 05.01.2026**

**SHAH- KALYAN SINGH TRIBUTE**

Union Home Minister Amit Shah paid tribute to the Senior BJP leader and former Uttar Pradesh Chief Minister Kalyan Singh on his birth anniversary today. In a social media post, Mr Shah said that Kalyan Singh symbolised a crime-free administration in Uttar Pradesh and never compromised on the principles of protecting the nation's heritage and cultural pride. He said that Kalyan Singh ji remained firmly committed to his ideological values and even relinquished power to uphold them.

Mr Shah added that Mr Singh's lifelong dedication to public welfare and service to the people continues to be remembered with respect and will remain an inspiration in public life.

**ISHANI/DIPENDRA/0736**

**SHUKLA MP-I 05.01.2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange warning for dense to very dense fog over Delhi, Chandigarh, East Uttar Pradesh, Haryana, Madhya Pradesh, Odisha and Punjab till tomorrow. The Met department has forecast dense fog over parts of Gangetic West Bengal, North-East India, Sub-Himalayan West Bengal and Jharkhand during the next two days. Similar conditions are likely to prevail over Himachal Pradesh and Uttarakhand till the 9th of this month. The weather agency has also predicted cold wave conditions over Delhi, Punjab, Haryana, Chandigarh, Jharkhand and Rajasthan during the next three days. IMD has forecast cold day conditions over Bihar and Uttarakhand for today.

Meanwhile, the air quality in Delhi-NCR continues to be in the poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 266 as of 7 AM today.

**ISHANI/0709**

**BHUPENDRA : SUSHMAA DP-I 05.01.2026**

**RAJNATH-SAMUDRA PRATAP**

Defence Minister Rajnath Singh commissioned the Indian Coast Guard's (ICG) first indigenously designed and built pollution control vessel Samudra Pratap in Goa today. The vessel will serve as a critical platform for enforcing marine pollution control regulations, maritime law enforcement, search and rescue operations, and safeguarding country's Exclusive Economic Zone. As the first indigenously developed pollution control vessel with over 70 percent domestic content, it features a helicopter hangar to extend its operational reach.

At the commissioning of Samudra Pratap, the Defence Minister hailed the vessel as a symbol of country's collective resolve and maritime confidence. Mr. Singh emphasized that protecting marine biodiversity is a moral responsibility in the face of climate change, noting that the ship will safeguard coral reefs and coastal communities. The Minister urged the industry to aim for 90 percent indigenization in future projects.

Built by Goa Shipyard Limited, this 114-meter hybrid Pollution Control Vessel is a powerhouse of Aatmanirbhar Bharat. It is designed to detect and recover oil spills, featuring advanced sweeping arms and dynamic positioning to protect country's Exclusive Economic Zone.

**MAHESH CHOPADE/PANAJI/MAIL/1156 HRS**

India has become the world's largest producer of rice, surpassing China. This was stated by Union Agriculture Minister Shivraj Singh Chouhan in New Delhi yesterday. He said, India's rice production has reached 150.18 million tonnes, compared to China's 145.28 million tonnes. Mr Chouhan said, India is now supplying rice in overseas markets.

**[S/B- SHIVRAJ SINGH CHOUHAN - 28 SECS ]**

The minister unveiled 184 improved varieties of 25 field crops developed by Indian Council of Agricultural Research at an event held in the national capital.